వుంది. పేజీలు తిరగవేస్తున్నాను రెపరెపమని పచ్చటి అరటిగెల నిశ్శబ్దంగా క్రింద పడింది, రోడ్డుమీద. తీసి 'దేశముఖ్' సంతకం చూసుకుని జేబులో పెట్టుకొన్నాను పది రూపాయలు. 'ప్రేమతో మీ మార్గరెట్' గదికి వెళ్లాను. విష్ణుమూర్తిని కలుసుకున్నాను. సంతోషంలో హృదయాలు విప్పి మాట్లాడుకున్నాము. ఆహ్లాదం తెలియబర్చుకున్నాము. కాని బాధ. అడుగున వెలితి. మనస్సు వెనకాల అడుగున బాధ.

హోటళ్లు, పాన్‌బీడాలు, సిగరెట్లు. సినిమాలు, వీధులు, విహారాలు, రహస్యాలు, నవ్వులు, పుస్తకాలు, విందులు, కాఫీలు, సిగరెట్లు. ప్రేమతో మీ మార్గరెట్. మళ్లా తిరిగి వెళ్లే రైలు

గదిలో తీరిగ్గా కూర్చుని రైలు టైము చూస్తున్నాను.

---

మధ్యతరగతి సంస్కృతికి జేజేలు

# నెరవేరిన భ్రాతృ ధర్మం

అమరశ్రీ

మా అన్నయ్యకు నామీద రోజురోజుకూ కోపం ఎక్కువైపోతున్నది. నేనుమాత్రం నా అభిప్రాయాన్ని మార్చుకోలేని స్థితిలో ఉన్నాను. మార్చుకున్నా అది మా అన్న తృప్తి కోసం మాత్రమే.

ఆరోజు సాయంకాలమైనా ఎక్కడకూ కదలలేదు. నాగదిలో పడుకొని ఏదో ఆలోచిస్తున్నాను. ఎందుకు వచ్చాడో కూడా నాకు తెలుసు. అతను దేనిని గురించి మాట్లాడటానికి వచ్చాడో కూడ నాకు తెలుసు. ఇదంతా నాకు ప్రాణకంటకంగా ఉన్నా సహిస్తున్నా. ఎందుచేతనో నాకే తెలియదు.

'రాత్రి కనుపించలేదేం?' అన్నాడు వచ్చి రావటంతోనే మా అన్న.

'ఇంట్లోనే ఉన్నానుగా' అన్నాను.

'నువ్వు రాగానే నాదగ్గరకు రమ్మనమని చెప్పమని మీ వదినతో చెప్పానే' అన్నాడు.

'వదిన నాతో చెప్పలేదు.'

'మీ 'రిజల్ట్స్' ఎప్పుడు వస్తాయి?'

'ఈ నెలాఖరులో వస్తాయి.'

మెల్లగా మా అన్న అసలు సంభాషణలోకి దిగాలని ప్రయత్నిస్తున్నాడు. అతని వైఖరినంతా గమనిస్తూనే ఉన్నాను ఆ స్థితిలో కూడ.

'ఈ శలవుల్లో నీపెళ్ళి స్థిరం చేస్తాను.'

నేనేమీ మాట్లాడలేదు.

'ఏమంటావు?'

'కొత్తగా నేననేదేముంది' అన్నాను.

'ఇప్పటికీ పెళ్ళిచేసుకోవటం నీకిష్టం లేదన్న మాటేగా.'

మళ్ళా కాస్సేపు నిశ్శబ్దం

'ఒకప్పుడు ఇష్టంలేనిది ఈరోజు మాత్రం ఏవిధంగా ఇష్టమౌతుంది.'

'నా కోసమని నీవు చేసుకుంటున్నట్లేనా?'

'ఆ! తప్పకుండా, అంతే' అన్నాను తాపీగా. నేనంత నిబ్బరంగా మాట్లాడుతూంటే మా అన్న చాల ఆశ్చర్యపడుతున్నాడు. నేనంత నిశ్చయంతో ఎన్నడూ మా అన్నతో మాట్లాడలేదు. ఇంత ధైర్యం, ఇంత శక్తిసామర్థ్యాలు నాలో అణగిమణగి ఉన్నాయని మా అన్న అనుకొని ఉండడు. నేను చదివిన బి. ఎ. నాకింత ఉపయోగపడుతుందని ఆయన అనుకోలేదు.

'తరువాత లోకం నన్ను చంపేస్తుంది తమ్ముడికి పెళ్ళి చేయలేదని. నన్నొక అసమర్థుడన వచ్చు లోకులు. స్వార్థపరుడు అని అన్నా అన వచ్చు. తండ్రి లేని తమ్ముడికి పెళ్ళిచెయ్యలేదనే అప్రతిష్ట వస్తే నాకేగా వచ్చేది?' అన్నాడు.

'అందుకనేగా, చేసుకుంటానంటున్నది.'

'చేసుకున్న తరువాత అవకతవకలు వస్తే అందరూ నా నోట్లో ఉమ్మివెయ్యరూ!'

'అవక తవక లెందుకు వస్తాయి?'

'నీ వైఖరి చెబుతోంది నీ భవిష్యత్తును.'

'జరుగబోయే విషయాలను గురించి కూడా చెబితే నేనేం చేయగలను? ఏమీ అసందర్భాలు జరుగకుండా నాకు చేతనయినంతవరకు ప్రయత్ని స్తాను. అమీద నేమాత్రం ఏంచేయగలను?'

ఆ చివరి వాక్యం మా అన్నలో ఒక గొప్ప సంచలనాన్ని సృష్టించింది.

'అసలు నీ వెందుకు పెళ్ళిచేసుకోవో చెప్పు.'

'చెప్పవలసిందేనా?' అంటూ ఎదురు ప్రశ్నించాను. అంత ధైర్యంగా నేనెన్నడూ మాఅన్నను ఎదుటబడి అడిగి ఎరుగను. మా అన్న నాకేసి విస్తుపోయి చూస్తున్నాడు.

'పెళ్ళిచేసుకొని భార్య నెందుకు సుఖపెట్టాలో, తిట్టాలో, అదుపాజ్ఞలలో పెట్టాలో, అసలు ఏవిధంగా ప్రవర్తించాలో నాకు బి. ఎ. చదువుకున్నా అర్థం కాలేదు. ఎందుకు ఆ పను లన్నీ చేయాలో నా కందకుండా ఉన్నది.'

'ఆ ఇంకా...' అంటూన్నాడు నేనుచెపుతూ చెపుతూ ఆగగనే, ఇదివర కెన్నడూ నన్ను గురించి తెలుసుకోలేని ఒక లక్షణాన్ని గ్రహించినట్టు.

'సామాన్యంగా అందరూ యంత్రాల లాగు చేసే ఆ పనులన్నిటినీ నేను చేయలేనేమో ననిపిస్తుంది. అదీగాక నేను భార్యను భరించలేను. పోషించలేను. నన్ను నేనే భరించలేని స్థితిలో నీమీద పడి జీవిస్తున్నాను. అటువంటి వాడిని భార్యని పోషించలేనని, నాకు గట్టి నమ్మకం కూడ ఉన్నది పోషించలేనివాడిని ఎవతెనో మెడ కెందుకు కట్టుకోవాలి? ఆ కార్యం సఫలం కాదని నాకు నమ్మక మున్నపుడు నే నెందుకు ప్రయత్నించాలి?'

మా అన్న పూర్తిగా నన్నవగాహన చేసుకోవటం కోసమని కాస్సేపాగాను.

'పెళ్లి చేసుకొన్నానంటే నాజీవితంలో సగభాగం పోయిందన్న మాటే. ఇంత త్వరగా నాజీవితంలో సగభాగాన్ని పూర్తిచేయతలచుకో లేదు. అసలు ముఖ్యకారణం అది' అన్నాను.

'నీపెళ్లి చేయట మనేది నావిధి అనన్నా తెలుసా నీకు?' అన్నాడు.

'ఎవ డన్నాడు?'

'ఒకడంటా డేమిటి?'

'నేను చేసుకోనన్నపుడునీలోపమే కుంటుంది.'

'కాని దానినంతా గమనించరు. తమ్ముడికి పెళ్లి చేయలేదనే అంటారు. తమ్ముడు పెళ్లి చేసుకోనన్నాడని అనరు.'

'సరే కానియ్.'

'కృష్ణమూర్తిగారి అమ్మాయిని రేపు చూడ టానికి పోదాం' అన్నాడు:

'నాకసలు అభ్యంతరమే లేదు' అన్నాను గాని నిజంగా నా మనసులో పీకుతూనేఉన్నది. నా కిష్టంలేని పని చేస్తున్నానని నాకు తెలుసు. ఎందుకోసం చేస్తున్నాను. పరిస్థితు లలాటివి. పరిస్థితులకు లొంగిపోతున్నాను. వ్యక్తిత్వంలేని మానవులుమాత్రం లొంగిపోతారు. నావ్యక్తిత్వం కూడా నశిస్తోంది. అసలు నాకు వ్యక్తిత్వ ముందా? అనుమానం తీరేదిలా కనుబడలేదు.

* * *

'పెళ్లి' నన్ను చంపబోయే ఒక పెను భూతంలా కనిపించిందా సమయంలో నాకు. ఎందుకు పెళ్లి? ఒక వ్యక్తిమీద మరొకవ్యక్తి అధికారం సంపాదించేటందుకు. సంపాదించి చలాయించేటందుకు. అవతల వ్యక్తిని అణగ ద్రొక్కి తన జీవితానికి బలిచేసేటందుకు. ఆ స్త్రీ అదృష్టం, తన జీవితానికి ఉపయోగపడేటందుకు. తన జీవితంకోసం మరొకరి జీవితాన్ని నాశనం చేయటమే కాబోలు ధర్మం?

పురుషుడి కేమివచ్చినా స్త్రీ భరించాలి. పురుషుడు చస్తే వాడికోసమే ఈసురోమని ఏడుస్తో జీవితాన్ని దొర్లించాలి. జీవితంలో వాడికవకాశాలు, అభివృద్ధిలేకపోతే ఆడదానికే లేవు పురుషుడు స్త్రీని తనకు కట్టుకోవటమే దానికి ముఖ్యకారణం. ఏడుస్తున్నా కూడా సంఘం కనికరించకుండా కూడా స్త్రీ జీవితాన్ని పురుషుడి జీవితాని కలిపించి విడపకుండా చేయడమే.

ఇద్దరమూ మేకులుకొట్టి 'పెళ్ళి'తో బిగించిన వారు స్త్రీకి సమానప్రాతినిధ్యమూ, ప్రతిపత్తీ, ఇవ్వవలసి వచ్చేటప్పటికి 'బోర్డు' తలక్రిందు వౌతుంది.

'పెళ్ళిచేసుకొన్న స్త్రీ స్వతంత్రించి ఒక్క పని చేయటానికేమైనా వాక్కుంటా!' ఒక మీటింగుకు పోవటానికి, పక్కింటికి భోజనానికి

తెల్సినా, తప్పులేదు. ఒకటి చేద్దామనుకున్నాడు: వాణ్ని, వాడి ఘోరాల్నీ పెద్దమనుషులముందు పెట్టి, ఆ నలుగురి చేతా ఛీ అనిపించి, ఇకపైన అలాంటి పనులు చేయననిపించో, లేకపోతే వాడ్నే యిల్లు మార్పించుకోమనో చేద్దామనుకొన్నాడు. కాని అదేమంత మర్యాదస్తుని లక్షణం కాదని తోచింది భార్యనిబజారు కెక్కించటమే ఔతుందని ఆ ప్రసక్తి మానుకొన్నాడు. ఇల్లు మార్పించటంకన్న ఉత్తమమైనపని కనపడలేదు. ఆమె అంతకంటె మరేత్రోవా చూపించలేదు.

ఇల్లు మార్పించాడు. తన యింటికీ, అతని యింటికీ కనీసం అరమైలు వుండేట్టు మార్పించాడు. సంతోషించాడు. కాని ఈ సంతోషం ఆమెలో కన్పించక పోటం మరీ ఆశ్చర్యాన్ని గొల్పింది రామారావుకు. కష్టంమీద ఆమె అభిప్రాయం తెల్సుకొన్నాడు. ఈ వూళ్లో వుంటే అతను మళ్ళా మనప్రక్కకు జేరొచ్చు. ఎలాగు? అని. అట్లానే అతను ఎదురుగ్గా వున్న రామకృష్ణయ్యగారి పాడుపడిన యిల్లు తీసుకున్నాడు. రామారావుకు తల తిరిగినంత పనయింది.

'మరోవూరు మార్పించుకోండి! ఆయన మనల్ని వెంటాడుతున్నాడు. మీరు లేని సమయంలో, ఈ వూళ్లో నన్నేదైనా చెయ్యొచ్చు; జరిగిం తరువాత అనుకొంటే లాభం లేదు. దీపం వుండగానే యిల్లు చక్కబెట్టుకోవాలె. ఏమిటీ మార్పించరా?' నిర్మలన్న మాటల్లో నిజం దొరికింది రామారావుకు.

తనింట్లో లేకపోతే, ఏ వూరన్నా అత్యవసరంగా పనివుండిపోతే వీడు, నల్లగా తుమ్మమొద్దులా, తన భార్యని ఏదన్నా చేయొచ్చు. ఆమె ఏం చేస్తుంది. తప్పించుకోవాలని వుంటుందిగాని ఏం లాభం? ఏం తప్పించుకోగల్గుతుంది? తనకెంత అప్రతిష్ట. తన భార్యని ఫలానావాడు-ఊహించుకొని రామారావు అసహ్యించుకొన్నాడు. ఆవేశ పడ్డాడు. ఏం తోచలేదు.

ఎంతో కష్టంతో, ఎన్నో రికమెండేషన్లతో మరోవూరు మార్పించుకొన్నాడు. కొన్నిరోజులు సౌకర్యాలు సరిగ్గా కుదరకపోయినా, రోజులు గడిచాక, కాస్త స్థిరపడ్డాక ఆవూరు కొత్తనిపించలేదు. వాళ్లిద్దరూ అన్యోన్యంగా వుంటున్నారు.

అతను ఆవూరు వచ్చినట్లు ఆర్డర్లు వచ్చినయ్. రామారావుకు భూనభోలోకాలు ఏకమయినంత ఆగ్రహం వచ్చింది, ప్రకోపించాడు. వాడి దౌష్ట్యాన్నిగూర్చి సన్నిహితులైన యిద్దరు ముగ్గురు మాష్టర్లకు చెప్పాడు. వాళ్లు 'ఊఁ' కొట్టడం తప్ప మరేమీ అనలేదు.

ఒకనాడు కనపడి వాడే నల్లగా... అడిగాడు-'మీ రెక్కడుంటున్నారు! నిర్మలగారు బాగున్నారా!' రామారావుకి ఏమీ తోచలేదు. అది కేవలం స్కూలయిపోయింది, లేకుంటే ఏదైనా చేసేవాడే; కనీసం తలవాచేట్లు చీవాట్లన్నా వేసేవాడు.

ఈ విషయం భార్యతో చెప్పాడు - ఆమె ఏడుస్తూ—

'ఆయన మనల్ని ఏదో చేయటానికి కొచ్చాడండీ, మళ్లా మనింటి దగ్గరగానే అద్దెకు తీసుకుంటాడు. ఇదంతా నాపరువు తీయటానికే వచ్చింది. మీకు వేయి నమస్కారాలు. ఈ వుద్యోగం కాస్తా మానుకొని మనవూరు వెళదాం. నాలుగెకరాలు వున్నయ్, దానితో మనం జీవించొచ్చు; వుద్యోగంలో వుంటే మనవెంటే కాచుకొనివుండి మీరు లేని సమయంతో ఏదైనా చేయొచ్చు. నామాట వినండి. వుద్యోగానికి నీళ్లు వదులుకోండి.'

అసలు రామారావు ఈ వుద్యోగానికి బతకలేక రాలేదు. నిక్షేపంలాంటి నాలు గెకరాలు పొలంవుంది. దాంతో జీవించలేక గాదు, అప్పుడు నిర్మల-'మీకు చదివిన విజ్ఞానాన్నంతా నాదగ్గర వెలయించటం దేనికండీ, శుభ్రంగా ఏ టీచరుగానో జేరి ఉద్యోగం చేస్తూంటే, హాయిగా వుండొచ్చు. వాళ్లిచ్చే డబ్బు చాలకపోతే కొద్దో గొప్పో యింటి దగ్గర్నుంచి తీసుకోవచ్చు. అనవసరంగా యింట్లోనే కూచుని తినేకన్న, అని ఆమె అన్నది. అందుమూలంగానే ఉద్యోగంలో జేరింది, రామారావు. ఇప్పుడామె ఉద్యోగానికి నీళ్లొదులుకోమంటే వొదులుకోటానికి అడ్డుచెప్పటం లేదు.

రామారావు ఉద్యోగం మానుకొని ఊళ్లో స్వంత యింట్లో కాపురం బెట్టాడు. ఉద్యోగం మానుకున్నందుకు వాళ్లు విచారించనూ లేదు. ఎందుకు మానుకున్నావ్ అన్నవారి కతను సమాధానం చెప్పనూ లేదు.